## భాష ఏదైనా భావమొక్కటే అనే సత్యాన్ని వాళ్ళెలా గ్రహించారు?

సయ్యద్ జహీర్ అహ్మద్ కథ

# మాతృభాష

సంగీత నిండు గర్భిణి. ప్రతితల్లి ఆడపిల్ల కనాలనో— మగపిల్లాణ్ణి కనాలనో ప్రసవానికి పూర్వం కలలు మెండుగా కంటుంది. కాని సంగీత విషయంలో అందుకు విభిన్నమైన ఆలోచన. తను జన్మనిచ్చేశిశువు ఆడపిల్లయినా, మగపిల్లవాడైనా ఎవరైతేనేం? వారిని ఇంగ్లీషు మీడియంలో చేర్పించి తాత ముత్తాతలనాటి తెలుగు బూజును వదలగొట్టించాలని ఆమె ప్రగాఢ ఆకాంక్ష. తన పిల్లలు తెలుగును మాట్లాడక, ఇంగ్లీషులో అనర్గళంగా— జలపాతపు హోరులా మాట్లాడాలని— 'మమ్మీ' 'డాడి' 'అంకుల్' 'ఆంటీ' అని పిలవాలని చిరకాల ఆకాంక్ష.

తనకంటూ చదువు ఎటూ అబ్బలేదు. తన పిల్లల్ని మాత్రం ఇంగ్లీషుమీడియం చదివించాలని తాపత్రయం. కనీసం స్వంత అక్క కొడుకు తనని 'ఆంటీ' అని పిలవడు కదా! వాడు టెన్త్‌క్లాసు తెలుగుమీడియం చదువుతున్నాడు. కాబట్టి తెలుగులోనే 'పిన్ని' అని సంబోధిస్తాడు. తనకు 'ఆంటీ' అని ఇంగ్లీషులో పిలిపించుకునే అదృష్టం కూడాలేదు. దీనికంతటికి కారణం పొరుగింట్లోని శోభన బి.యస్సీ ఇంగ్లీషు మీడియంలో చేసింది. ఆవిడ భర్త యం.ఏ (లిట్) ఇంగ్లీషులో చేశాడు. శోభన తన ఇద్దరు పిల్లలు సుకేష్, ముకేష్‌లను ఇంగ్లీషు మీడియం స్కూలులో చేర్పించింది. ఏడాది తిరక్క ముందే వాళ్ళు 'మమ్మీ' అని పిలుస్తుంటే ఎంత బావుంటుంది. శోభన ఆవిడ భర్త కోపమొచ్చినప్పుల్లా నైసుగ తెలుగులో కాకుండా ఇంగ్లీషులో తిట్టుకునేవాళ్ళు.

తెలుగులో కంటే ఇంగ్లీషులో తిట్లు




చాలా బావుండేది 'ఏవిటి పిన్నీ! ఇంగ్లీషులోనే ఎందుకు తిట్టుకుంటారు? అని ఎన్నిసార్లు అడిగినప్పుడల్లా—

తెలుగులో తిట్టుకొంటూ ఉంటే పిల్లలు అలవాటు పడతారు అంటుంది.

'ఇంగ్లీషులో తిట్టుకొంటే అలవాటుపడరని మీ అభిప్రాయమా?' అడిగింది తను.

'కాదు ఇంగ్లీషులో అర్థం కావని. పైగా

తెలుగులో తిట్లు అసహ్యంగా, జుగుప్స కలిగించే విధంగా వుంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే వల్గర్‌గా వుంటాయి. తొందరగా అర్థమైపోతాయి. అదే ఇంగ్లీషులో అయితే కామన్‌గా డిఫరెంట్‌గా వుంటాయి కాబట్టి పిల్లలు వాటిని అంతగా పట్టించుకోరు' చెప్పింది శోభన.

తీరా శోభనపై ప్రేమ ఒలకబోసినప్పుడు 'డాలింగ్ డాలింగ్' అని కొంగు పట్టుకుతిరుగుతాడు భర్త. తనకు కూడా అలా తన భర్తతో పిలిపించుకోవాలని ఆసక్తి కలుగుతుంది.

భర్త రఘు ప్రక్కలో చేరి 'ఏవండీ! నన్ను... డాలింగ్... అని పిలవండి' అంది గోముగా ముఖం పెట్టి. భర్త ఆమె ముఖంలో ముఖం పెట్టి—

వచ్చిరాని ఇంగ్లీషు భాష మనకెందుకు సంగీతా! లక్షణంగా తెలుగులో పదాలు దొరక్కనా ప్రాణేశ్వరి' అన్నాడు భర్త.

సంగీతకు 'ప్రాణేశ్వరీ' అనే సంబోధన సాధారణంగా వుంది. తన చిన్ననాడు బామ్మ 'ఈశ్వరమ్మ' అని నామకరణం చేసింది. తన తల్లికి పేరు పాతగా కన్పిస్తే రాను వ్యవహారికంగా సంగీతగా మారిపోయింది. సంగీతకు ప్రాణేశ్వరీ అనడం జిగురుఅంటించిన స్టిక్కరులా వుంది. 'సుందరీ' అని పిలిస్తే వ్యంగంగా వుంటుంది. తను స్తుతింపదగ్గ సౌందర్యగత్తె కాదుగా.

డైలీ పేపరు చదువుతున్న రఘును ఓమారు పిల్చింది వచ్చిరాని ఇంగ్లీషులో 'ఓ మై డాలింగ్' పేపర్లోంచి తలపక్కకు తీసి తననేనా అన్నట్లు ఆశ్చర్యంగా చూశాడు.

'ఏమిటో దేవిగారికి ప్రేమ ముంచుకొచ్చిందా?'

'ఏం లేదు. మనకు పుట్టబోయే బిడ్డను ఇంగ్లీషు మీడియంలో చేర్పిద్దామండీ' అడిగింది అమాయకంగా.

'ముందు డెలివరీ కాని, తర్వాత ఆలోచిద్దాం' అన్నాడు చిర్నవ్వుతో— అదేదో తీరని కోరికలా తోచిందతనికి.

సంగీత కోరిక కొద్దిరోజుల్లో నెరవేరబోతుంది. పురిటి నొప్పులు, ఆ తర్వాత సంగీత ఆడపిల్లను ప్రసవించడం జరిగింది. సంగీత భర్త ముఖం చిన్నబుచ్చుకున్నాడు. మగపిల్లాడైతే కట్నం బాధ వుండేది కాదు. ఆడపిల్ల అయినందుకు కట్నం కోసం నానా అవస్థలు పడవల్సి వస్తుందని విచారంలో వున్నాడు.

ఆడపిల్ల చదివి ఊళ్ళు వెలగబెట్టేదేముందీ తెలుగు మీడియం చదివిద్దాము అన్నాడు. పైగా తనకా స్తోమత లేదన్నాడు.

భర్త తిరస్కారం పట్ల అలక పాన్పునెక్కి ఆడపిల్ల అయితేనేం ఇంగ్లీషు మీడియం చదివించి తీరాల్సిందే' అని గట్టి పట్టుబట్టింది. సంగీత కోరిక మేరకు పిల్లకు సింపుల్‌గా 'లిల్లీ' అని నామకరణం చేశారు.

రెండేళ్ళు కూడా నిండీనిండని ప్రాయంలో లిల్లీని ఇంగ్లీషు మీడియం స్కూల్లో చేర్పించారు. ఇంత చిన్న వయసులో పిల్లలు చదువుకోలేరండి అని ఆ స్కూలు హెడ్‌మిసెస్ అన్నా— చదువుకోకపోయినా డెయిలీ స్కూలుకువచ్చే అలవాటైనా అవుతుంది. అని మొండిగా స్కూల్లో జాయిన్‌చేసింది సంగీత.

చిన్నారి తప్పుటడుగులు వేస్తూ— వచ్చిరాని మాటలు పలుకుతుంటే తల్లికెంత

ఆనందం కలుగుతుందో— అలా సంగీత తన బిడ్డ 'ఎబిసిడి'లు పలుకుతుంటే తెగ ఆనందపడిపోయేది. ఏడాది. గడిచింది. లిల్లీ 'మమ్మీ' 'డాడీ' అని వత్తి వత్తి పలుకుతుంటే సంగీత నరనరాల్లో ఆనందం పొంగిపొర్లేది.

తన అభిప్రాయానికి అనుగుణంగా భర్త రఘు భార్య సంతోషానికి వంత పాడాడు తను చేసేది ఏమీలేదని గ్రహించి.

ఇప్పుడు 'లిల్లీ'ని యల్.కె.జిలో కూర్చోబెట్టారు. మోయలేనంత బరువైన అరడజను పుస్తకాలు భుజాల మీదుగా గోతాం సంచిలా వేలాడేసుకుని మెడ వంగిపోయేట్టు మోస్తుంది. నీటుగా క్లాసు వర్క్ చేస్తుంది. అదీ చాలదని బోలెడంత హోంవర్క్ ఇస్తుంది టీచర్. లిల్లీ క్లాస్‌వర్క్ చేసి అలిసిపోయేది. ఇక హోమ్‌వర్క్ చేయాలంటే మహావిసుగుపుట్టేది. తప్పదు— చేయకపోతే టీచర్ పనిష్మెంట్‌గా ఒకటికి పదిసార్లు తిరగా వ్రాయిస్తుంది. కొడుతుంది. అతి ప్రయాసతో హోంవర్క్ చేస్తూ కనీసం తిండి కూడా తినకుండా నిద్రలోకి జారుకునేది.

అందరు పిల్లల్లాగే సాయంత్రం అవగానే ఆటలాడుకోవాలని ఆరాటపడేది. కాని ఇంట్లో తల్లి భయం— స్కూల్లో టీచర్ భయం. పొద్దున్నే హోమ్‌వర్క్ చేయడానికని మాంఛి నిద్రలోంచి మేల్కొలిపి కూర్చోబెడుతుంది సంగీత.

లేవకపోతే బిస్కట్లిస్తాను. చాక్లెటిస్తాను అంటూ ఆశ చూపిస్తుంది. ఆశపడి లిల్లీ నిద్రలేచి పుస్తకాలతో కుస్తీపడుతుది. తర్వాత కొద్దిక్షణాల్లో టిఫిన్ రెడీ. గబగబ టిఫిన్ తినేశాక లిల్లీని స్కూలుకు చేరవేయడానికని రిక్షావాడు అరడజను పిల్లల్ని వెంటేసుకొని లిల్లీని గుంపులో కుక్కి స్కూలుకు చేరుస్తాడు.

స్కూలు చేరువవుతూనే సెంట్రల్ జైలు దగ్గరికొచ్చేసింది అనుకొంటుంది లిల్లీ.

## కోప్రో ఫాగస్ జంతువులు



తేనె పట్టులో ఉండే 'తేనె టీగల లార్వాలు' మైనాన్ని ఆహారంగా స్వీకరించి బ్రతుకుతుంటాయి. తేనె టీగల మైనం జీర్ణంకాదు. అందువల్ల మైనం మైనంగానే విసర్జించబడుతుంది. ఇలా విసర్జింపబడిన మైనం మరల లార్వాలచే ఆహారంగా గ్రహించబడుతుంటుంది. ఇలా తమ మలాన్ని ఆహారంగా తినే జంతువుల్ని 'కోప్రోఫాగస్' జంతువు అంటారు. అలాగే కొన్ని రకాల కుక్కలు, తమ పిల్ల కుక్కలు విసర్జించిన మలాన్ని తిని పరిసరాల్ని శుభ్రంగా ఉంచుతాయి.

చేసిన హోమ్‌వర్క్ బుక్స్, క్లాస్‌వర్క్ బుక్స్ రిఫర్ చేస్తుంది టీచర్. కరెక్టుగా వుంటే 'గుడ్ గర్ల్' అని వీపు తడుతుంది. అప్పటికప్పుడు ర్యాంకు కూడ నిర్ణయిస్తుంది తప్పుతడకలుంటే వీపు అదిరిపోయేలా కొడుతుంది.

హోమ్‌వర్క్ అప్పజెప్పేసరికి టీచర్ ఏమంటుదోనని భయం భయంగా చిన్నారి లిల్లీ గుండె చిక్కబట్టుకుంటుంది. ఆ తర్వాత రైమ్స్ గొంతు చించుకునేలా అరచి గీపెట్టాలి. తిన్న టిఫినంతా అరగంటకే జీర్ణమైపోతుంది. నాలుగుగంటల ఏకకాలంలో ఒకగంట గీపెట్టినా అలుపు వచ్చేస్తుంది. తోటకూర కాడలాగ వాలిపోతూ వుంటుంది లిల్లీ. మధ్యాహ్నం కోసం టిఫిన్ బాక్స్‌లో ఏమేమి వుంటాయో! ఎప్పుడెప్పుడు తిందామనుకునే కోరిక ఎక్కువవుతూ వుంటుంది. ఎప్పుడెప్పుడు లాంగ్‌బెల్ కొడతారనే వేచి వుంటుంది. లాంగ్‌బెల్ కొడుతూనే గబగబ టిఫిన్ బాక్స్ తెరిచి ఆవురావురుమని గబగబా అయిదే అయిదు నిమిషాల్లో ఖాళీచేసేసి తిరిగి క్లాసు వర్క్‌లో మునిగిపోయేది పాపం లిల్లీ.

'హూ ఇల్లు సబ్ జైలు, స్కూలు సెంట్రల్ జైలు. ఇక ఆడుకోడానికి టైమెక్కడుందో! తను పుట్టడం తప్పు' పుట్టినా ఒకవేళ అందరి పిల్లల్లాగే ఆడుకోడానికి టైమ్‌లేదే! తన దురదృష్టానికి బాధపడింది లిల్లీ. లిల్లీ ఇంట్లో ఇంగ్లీషు మాట్లాడాలి. స్కూల్లో ఇంగ్లీషు మాట్లాడాలి. అసలు తెలుగుభాష ఆనవాలు మృగ్యమైంది లిల్లీకి. రెండు మాటలు ఇంగ్లీషులో మాట్లాడినా చాలా షార్ప్‌గాను, స్పీడుగాను వుంటాయి.

ఒకరోజు బ్రహ్మాండంగా వర్షం కురిసింది. స్కూలు పిల్లల్ని వాళ్ళ తల్లిదండ్రులు పిలుచుకుపోయారు. పెద్దపిల్లలు జట్లు జట్లుగా వెళ్ళిపోయారు. పాపం లిల్లీ ఒక్కతే స్కూల్లో వుండిపోయింది. ప్యూను వచ్చి లాక్ చేయడంతో తాను స్కూలు బయట గేటుకు ఆనుకొని రిక్షావాడి కోసం వెయిట్ చేసింది చాలాసేపు. చీకట్లు ముసురుకొంటున్నా రిక్షావాడు రాలేదు. తన పాలిట రిక్షావాడు సెంట్రీలాటివాడు. ఇప్పుడతని కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. వర్షం కురిసింది కదాని టీచర్ హోమ్‌వర్క్ ఇవ్వలేదు. పాపం! టీచర్ ఎంతమంచిది. టీచర్‌ను మనసారా తొలిసారి అభినందించుకుంది మనసులోనే లిల్లీ. హోమ్‌వర్క్ లేనందుకు తనకెంతో రిలీఫ్‌గా వుంది. కాని రిక్షావాడు ఈ పాటికి వచ్చివుంటే ఇంటికి చేర్చివుంటే హాయిగా ఆడుకునేదాన్ని అనుకొంటుండగా రిక్షావాడు వచ్చి రిక్షాలో కూర్చోబెట్టాడు. వర్షం పడిన ఉత్సాహంతో పిల్లలంతా ఏకంగా గోలచేయడం మొదలుపెట్టారు. కేరింతలతో గోలగోలతో రిక్షావాడు ఇంటికి చేర్చాడు లిల్లీని.

ఇంటి దగ్గర వానకు నిలబడ్డ నీళ్ళు మోకాళ్ళ దాకా వున్నాయి. పైగా మున్సిపాల్టీ వాళ్ళు త్రవ్వేసిన గోతుల్లో నీళ్ళు నిండి బురదగా వుంది. చిటపట చినుకులు సన్నగా కురుస్తూనే వున్నాయి. అయినా వాతావరణం చల్లగా, ప్రశాంతంగా వుంది.

సంగీతా కిచెన్‌రూంలో స్వీట్స్ చేస్తుంది

రఘు భార్య ప్రక్కన జేరి లొట్టలేస్కుంటూ స్వీట్స్ తింటున్నాడు. సంగీత చేతి వంటకాన్ని తెగమెచ్చుకుంటూ తినేస్తున్నా

డు. భర్త మెప్పు కోసం మరిన్ని స్వీట్స్ కొసరికొసరి తినిపిస్తుంది.

లిల్లీ మెల్లగా చడీచప్పుడు కాకుండా అడుగులేస్కుంటూ కిచెన్‌లో కెళుతూ 'మమ్మీ' ఐ లైక్ స్వీట్స్' అంది. లిల్లీ రాకతో ఉలిక్కిపడ్డారు భార్యాభర్తలిద్దరు. ఇద్దరు క్షణంపాటు నిరుత్తరులయ్యారు. కాసేపటికి లిల్లీకో స్వీట్ ముక్కనిచ్చాడు తండ్రి.

లిల్లీ స్వీట్ తీసుకుని 'మమ్మీ! టుడే నో హోమ్ వర్క్ ఐ గోటు ప్లే ప్లీజ్ మమ్మీ' బతిమాలింది.

ఏదో అర్థమైనట్టు సంగీత 'ఓ.కె' అంది.

కొంతసేపటి తర్వాత బయట్నుంచి అమ్మా! అంటూ గావుకేక ప్రతిధ్వనించింది

కేక విన్న సంగీత కిచెన్‌రూం వదిలి పరుగుపరుగున బయటికొచ్చింది. ఆమెతో పాటు భర్త రఘు కూడా పెద్ద పెద్ద అంగలతో బయటికొచ్చాడు.

లిల్లీ కేకలు పెడుతూ బురదగుంటలో పడివుంది. రఘు లిల్లీని బురదగుంటలోంచి ఎత్తుకొచ్చాడు.

సంగీత మబ్బువీడిన ఆకాశంలా నిర్మలంగా నిల్చుంది. ఆశ్చర్యంగా చూస్తుంది. ఆమెకాశ్చర్యాన్ని కలిగించిన విషయం ఏమంటే— ఎప్పుడూ మమ్మీ అని పిలిచే లిల్లీ అమ్మా...! అని ఎలా కేకపెట్టిందని!

'చూశావా సంగీతా! లిల్లీ ఇంగ్లీషు మీడియం చదివినా తెలుగింటి పిల్లే సుమా! మన సాంప్రదాయాలకు, ఆచారాలకు అలవాటుపడిన ఈదేశపు పిల్ల 'మాతృభాష' మరచిపోతుందా!' గర్వంగా అన్నాడు రఘు.

## 'డీ వాల్యుయేషన్' దెబ్బ

రూపాయి విలువ తగ్గించటంవలన విదేశీ ద్రవ్యపు విలువలు పెరగటం నిజమే. కాని భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేసే విదేశీయులు కొంతమంది, టీ వంటి పదార్థాలను రూపాయి ధరల్లోనే కొంటాం, రేటు చెప్పండి అంటున్నారు. ఉదాహరణకి, ఇరాన్ దేశంవారు, భారతీయ తేయాకు అధిక మొత్తంలో కొంటారు. నిజానికి వారు డాలర్ల రూపంలో ధర చెల్లించాలి. కాని వారు ఇప్పుడు రూపాయిల్లో ధర చెల్లిస్తా మంటున్నారు. భారత్ అధికారులు ఇలా కుదరదు అంటే, ఇరాన్‌వారు మాకు టీ వద్దంటున్నారు?

—ప్రతూరి.